**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం


MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల శుక్రవారం 1 నవంబర్ 2024 పేజీలు :4 వెల : 2.00

## ఇంచు భూమి కూడా వదులుకోం

### బార్డర్‌లో రాజీ పడే ప్రసక్తే లేదు: ప్రధాని మోడీ




**మన వార్త** భారత భూభాగంలో ఇంచు భూమిని కూడా వదులుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని.. సరిహద్దుల్లో రాజీపడే ప్రసక్తే లేదని ప్రధాని మోడీ తేల్చి చెప్పారు. దీపావళి పర్వదినం సందర్భంగా గురువారం ప్రధాని మోడీ తన సొంత రాష్ట్రంలో గుజరాత్?లో పర్యటించారు. కచ్ తీరంలోని సర్ క్రీక్ ప్రాంతంలోని లక్కీ నాలా వద్ద సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్), ఆర్మీ, నేవీ, వైమానిక దళ సిబ్బందితో కలిసి మోడీ దీపావళి వేడుకలు సెలబ్రేట్ చేసుకున్నారు. జవాన్లకు స్వీట్లు తినిపించి మోడీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మోడీ మాట్లాడారు. ప్రత్యర్థుల నుండి ఎదురయ్యే సవాళ్లు, 21వ శతాబ్దపు అవసరాలను దృష్టిలో పెట్టుకుని మన సైన్యాన్ని, భద్రతా దళాలను ఆధునిక వనరులతో పటిష్టం చేస్తున్నామని తెలిపారు. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన సైన్యాల్లో భారత్ ఒకటి అన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యంగా భారత్ వేగంగా ముందుకు సాగుతోందని.. ఇందులో దేశ సైనికుల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. సరిహద్దు పర్యాటకం జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని.. కచ్‌కు ఇందులో అపారమైన సామర్థ్యం ఉందని పేర్కొన్నారు. కాగా, 2021లో తూర్పు లడాఖ్‌లోని గాల్వాన్‌లోయ వద్ద భారత, చైనా జవాన్లకు పెద్ద ఎత్తున ఘర్షణలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే.

## స్పెయిన్‌లో వరద బీభత్సం



**మన వార్త** యూరప్ దేశం స్పెయిన్ ప్రకృతి ప్రకోపానికి గురైంది. ఇంతకుముందెన్నడూ లేనంత స్థాయిలో భారీ వర్షాలు, వరదలు ఆ దేశ తూర్పు, దక్షిణ ప్రాంతాన్ని ముంచెత్తాయి. అనేక గ్రామాలు నదులను తలపిస్తున్నాయి. రెండు రోజులుగా ప్రజలు ఇండ్లల్లో బిక్కుబిక్కుమంటూ గడపాల్సి వస్తున్నది. పలు పట్టణాలు, గ్రామాల్లో వరద ధాటికి కార్లు, పెద్ద పెద్ద కంటైనర్లు సైతం కొట్టుకుపోయాయి. వివిధ చోట్ల జరిగిన ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య బుధవారం నాటికి 72కు చేరుకుందని, మృతుల సంఖ్య మరింత పెరగవచ్చునని అత్యవసర సేవల విభాగం వెల్లడించింది. అనేక పట్టణాల్ని వరద నీరు ముంచెత్తిందని, ప్రమాదం అంచున ఉన్నాయని స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ తెలిపారు. 'ఎలుకల మాదిరి మేమంతా ఇండ్లల్లో చిక్కుకుపోయాం. వీధుల్లో నీరు మూడు మీటర్ల ఎత్తుకు చేరుకుంది' అని వాలెన్సియా పట్టణ మేయర్ రికార్డో గాబ్లడాన్ చెప్పారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## తెలంగాణలో పడిపోతున్నఎయిర్ క్వాలిటీ

### ఈ 23 జిల్లాల్లో యమ డేంజర్




**మన వార్త** తెలంగాణలో గాలి నాణ్యత దెబ్బతింటున్నది. ఒకటి, రెండు సిటీల్లో కాదు.. దాదాపు అన్ని ప్రధాన పట్టణాల్లోనూ ఎయిర్ క్వాలిటీ పడిపోతున్నది. సిటీల పరిధి విస్తరిస్తుండడం, నిర్మాణాలు, వాహనాలు, పరిశ్రమలు పెరిగిపోతుండడం వంటి కారణాలతో వాయు కాలుష్యం ఎక్కువైపోతున్నది. ఫలితంగా గాలిలో కాలుష్య కారకాలైన పార్టిక్యులేట్‌మ్యాటర్(పీఎం) 2.5, పీఎం 10 స్థాయిలు పెరుగుతున్నాయి. ఆ జిల్లాల్లో 100కు పైనే.. రాష్ట్రంలోని 23 జిల్లాల్లో ఎయిర్?క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) వందకు పైగానే నమోదవుతున్నది. వరంగల్, హనుమకొండలో హైదరాబాద్?కు మించి ఏక్యూఐ నమోదవడం ఆందోళన కలిగిస్తున్నది. వరంగల్?లో అత్యధికంగా ఏక్యూఐ 143 ఉండగా, పీఎం 2.5 స్థాయిలు క్యూబిక్ మీటర్ గాలిలో 59 మైక్రోగ్రాముల మేర ఉన్నట్టు లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. ఏడాదిలో ఏక్యూఐ సగటు 120గా ఉండగా, దాదాపు 180 రోజుల పాటు అదే స్థాయిలో ఏక్యూఐ నమోదవుతున్నది. హనుమకొండలో ఏక్యూఐ 130 ఉండగా, పీఎం 2.5 స్థాయిలు క్యూబిక్ మీటర్? గాలిలో 48 మైక్రోగ్రాముల మేర ఉన్నాయి. ఏడాదిలో ఏక్యూఐ సగటు 116గా, 179 రోజుల పాటు అంతే స్థాయిలో ఏక్యూఐ రికార్డ్‌అయింది. ఇక హైదరాబాద్, నల్గొండ, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్, జగిత్యాల, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్‌వంటి జిల్లాల్లోనూ ఏక్యూఐ 110 కన్నా ఎక్కువగానే ఉంటున్నది. హైదరాబాద్?సిటీలో ఏక్యూఐ 128 ఉండగా, పీఎం 2.5 స్థాయిలు 46 గ్రాముల మేర ఉంటున్నాయి. ఏడాదిలో 166 రోజుల పాటు గాలి నాణ్యత అత్యంత తక్కువగా ఉంటున్నట్టు తేలింది. హైదరాబాద్‌సిటీ పరిధిలోని సనత్‌నగర్‌లో 125, రాజేంద్రనగర్‌లో 124, మేడ్చల్?లో 120, జీడిమెట్లలో 116, పటాన్‌చెరులో 114 మేర ఏక్యూఐ నమోదవుతున్నట్టు తేలింది.

## కులగణనలో టీచర్లు పాల్గొనాలి




కులగణన సర్వేలో ప్రభుత్వ టీచర్లను భాగస్వాములను చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తో కలిసి బుధవారం ఆయన సెక్రటేరియెట్?లో ఉపాధ్యాయ సంఘాల నేతలతో సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. సర్వే ప్రాధాన్యత, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనను వివరించారు. టీచర్లు సామాజిక స్పృహ, గురుతర బాధ్యత ఎరిగిన వారు అని, అందుకే వారిని సర్వేలో భాగస్వామ్యం చేయనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల నేతలు కోరినట్టు సెప్టెంబర్ 9 నుంచి 15 వరకు వరుస సెలవుల మధ్య సర్వే చేపట్టడం, ఉదయం వేళల్లో సర్వే నిర్వహించడం, సెలవు రోజుల్లో సర్వే విధుల్లో పాల్గొన్న టీచర్లకు పరిహారంతో కూడిన సెలవులు మంజూరు చేయడంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. సోషియో, ఎకనామిక్, ఎడ్యుకేషన్, పొలిటికల్, ఎంప్లాయిమెంట్ రంగాల్లో ఎవరెవరు, ఏ స్థాయిలో ఉన్నారో తెలుసుకునేందుకు సర్వే ఉపయోగపడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. అయితే, గత ప్రభుత్వ హయాంలో తాము సకల జనుల సర్వే చేశామని, ఆ సర్వే ఎటు పోయిందో ఎవరికీ తెలియదని ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షౌకత్ అలీ తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం కోరుకున్న విధంగా సర్వే చేపట్టడానికి టీచర్లు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. టీచర్లు అయితేనే సర్వే బాగా చేస్తారని తమపై నమ్మకం ఉంచినందుకు ప్రభుత్వానికి పీఆర్ టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సర్వేలో పాల్గొనే టీచర్లకు పరిహారంతో కూడిన సెలవు మంజూరు చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య కోరారు. కుల గణన సర్వేలో సంపూర్ణంగా సహకరిస్తామని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. గత ప్రభుత్వం టీచర్లకు ఆదేశాలు జారీ చేసేదని.. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తమను పిలిచి, అభిప్రాయాలు తెలుసుకోవడం బాగుందని మోడల్ స్కూల్స్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండయ్య అభినందించారు.

## తెలంగాణ పోలీసులకు కేంద్ర అవార్డులు




**మన వార్త** ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ప్రతి ఏటా ఇచ్చే 'కేంద్రీయ గృహమంత్రి దక్షతా పదక్' అవార్డులను ఈ ఏడాదికి గానూ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. ప్రత్యేక ఆపరేషన్లు, దర్యాప్తు, ఫోరెన్సిక్ సైన్స్ తదితర విభాగాల్లో అసాధారణ ప్రతిభ కనపరిచిన పోలీసు సిబ్బందికి ఈ అవార్డులను అందజేయనుంది. దేశవ్యాప్తంగా 463 మంది పోలీసు సిబ్బందికి ఈ అవార్డులను ప్రకటించారు. ఇందులో తెలుగు రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా అస్సాం, బిహార్, అరుణాచల్ ప్రదేశ్, ఛత్తీస్గఢ్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలు, ఢిల్లీ, జమ్మూకశ్మీర్, చండీగఢ్ తదితర కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన పోలీసులు, సీఆర్పీఎఫ్, సీబీఐ, ఎన్ఐఏ, ఎస్పీపీ, ఐటీబీపీ వంటి కేంద్ర సాయుధ బలగాల సిబ్బందికి ఈ అవార్డులను ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఇద్దరు ఎస్పీలు, తెలంగాణ నుంచి ఒక ఎస్పీతో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు పోలీసు కానిస్టేబుళ్లకు ఈ పురస్కారాలు దక్కాయి.

## హైదరాబాద్ రోడ్లపై చెత్త వేస్తే రూ.500 ఫైన్




**మన వార్త** హైదరాబాద్ రోడ్లపై చెత్త, నిర్మాణ వ్యర్థాలు వేస్తున్న వారికి జీహెచ్ఎంసీ ఫైన్లు వేసేందుకు సిద్ధమైంది. ఈ మేరకు సర్క్యులర్ జారీ చేసింది. రోడ్లపై చెత్త వేస్తే సర్కిల్ స్థాయిలో మెడికల్ ఆఫీసర్లు, కన్ స్ట్రక్షన్ అండ్ డిమాలిష్(సీ అండ్ డీ) వ్యర్థాలు వేస్తే టౌన్ ప్లానింగ్ అధికారులు రూ.500 లేదా అంతకు మించి ఫైన్లు వేయనున్నారు. ఇందుకోసం సర్కిల్ స్థాయిలో ప్రత్యేకంగా టీమ్స్‌ను ఏర్పాటు చేశారు. రోడ్లపై చెత్త వేయొద్దని ఎన్నిసార్లు చెప్పినా జనం వినడం లేదు. అలాగే ఇండ్లను కూల్చి ఎక్కడ పడితే అక్కడ నిర్మాణ వ్యర్థాలను తీసుకొచ్చి డంప్ చేస్తున్నారు. ఫైన్లు వేస్తేనైనా మార్పు కనిపిస్తుందని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

## వేములవాడకు ప్రత్యేక బస్సులు




**మన వార్త** కార్తీక మాసం పురస్కరించుకుని వేములవాడ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునే భక్తుల కోసం శని,ఆదివారాల్లో వరంగల్ నుంచి వేములవాడకు, సోమ, మంగళ వారాల్లో వేములవాడ నుంచి వరంగల్‌కు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్ఎం సుచరిత బుధవారం తెలిపారు. శబరిమలై, అరుణాచలం గిరి ప్రదక్షిణకు వెళ్లే వారి కోసం ప్రత్యేక బస్సులు నడుపుతున్నామన్నారు. ముందస్తు రిజర్వేషన్ కోసం టీజీఎస్ఆర్టీసీ వెబ్‌సైట్‌ను లేదా సమీపంలోని డీఎంలను సంప్రదించాలని పేర్కొన్నారు.

## వేములవాడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమం..



**వేములవాడ, అక్టోబర్ 31 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణంలోని మహంకాళి చౌరస్తా వద్ద వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమనికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ఇందిరా గాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## గేదెలకు అడ్డా సుజాతనగర్ హై స్కూల్ అడ్డ



అక్టోబర్ 31 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రం కూత వేటు దూరంలో ఉన్నటువంటి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ప్రతిరోజు పశువుల మేతకు అడ్డాగా మారిపోయింది స్కూల్ గ్రౌండ్ ఆవరణలో పచ్చగా ఉన్నటువంటి గడ్డిని మేత కొరకు దొంగదారుల్లో పశువుల యజమానులు ప్రతిరోజు స్కూల్ గ్రౌండ్ ను అడ్డాగా మార్చుకుంటున్నారు ఒకవైపు గేటుకు తాళం ఉన్న మరోవైపు ప్రహరీ గోడ నిర్మాణం మధ్యలో ఆగటంతో స్కూల్ యజమాన్యం సిబ్బంది ఎన్నిసార్లు కంచ కట్టిన కంప పెట్టిన తీగలతో కట్టిన కూడా పశువుల కాపరులు వాటిని తొలగించి మరి పాఠశాల వారి కళ్ళుగప్పి పశువులను మేత కోసం వదులుతున్నారు ఇది ఏమని అడిగితే బాటసారిలు అడిగితే ఇది ప్రభుత్వ స్థలమని మీరెవరు మాట్లాడటానికి అని గొడవలు పెట్టుకున్న సందర్భాలు పశువుల కాపరులు యజమానుల పని అవుతున్నది కనీస బాధ్యత లేకుండా పిల్లలు చదువుకునే స్థలం అనే ఆలోచన కూడా రాకుండా పశువులకు అడ్డాగా మారుస్తున్నారు పశువుల కాపర్లు యజమానులు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ సమస్యను గుర్తించి స్కూల్ పిల్లలు చదువుకునే స్థలాలలో పశువులు రాకుండా తగు చర్యలు తీసుకుంటారని రోడ్డున వెళ్లే బాటసారిలు గ్రామ ప్రజలు మేధావులు కోరుతున్నారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ వర్ధంతి

**-మరియు శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి..**



**పరకాల,అక్టోబర్ 31బీ(మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)**
పరకాల పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా గాంధీ వర్ధంతి మరియు భారత రత్న శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ నాయకులు ఎక్స ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, పరకాల ఎక్స్ సర్పంచ్ రూప చందర్, పసుల నాగరాజు, బొచ్చు బాబు, లక్కం వసంత శంకర్, గొట్టే రమేష్, బొచ్చు భాస్కర్, మండల బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, పరకాల పట్టణ ఉపాధ్యక్షులు మంద నాగరాజు మరియు కార్యకర్తలు పాల్గొని చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

**-నివాళులు అర్పించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 31, ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
భారత దేశ మాజీ ఉప ప్రధాని, మాజీ కేంద్ర హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి గురువారం కలెక్టరేట్ ఘనంగా నిర్వహించారు. జిల్లా యువజన అండ్ స్పోర్ట్స్ ఆద్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత స్వాతంత్ర్య పోరాటం, భారతదేశ నిర్మాణంలో అందించిన సేవలను కొనియాడారు. ఇక్కడ జిల్లా యువజన అండ్ స్పోర్ట్స్ శాఖ అధికారి రాందాస్, జిల్లా వైద్యాధికారి వసంత రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం

**-రూరల్ మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్....**



**వేములవాడ అక్టోబర్ 31 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వకుళభరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు రూరల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా దేశానికి ఆమె చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు . తన ప్రతి రక్తపు బొట్టు దేశ పటిష్టతకు తోడ్పతుందని చెప్పిన మహనీయురాలు ఇందిరా గాంధీ అని కొనియాడారు. అలాగే ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో.మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రొండి రాజు.బండ శ్రీనివాస్.మాజీ సర్పంచ్లు సామ తిరుపతి. సోయినేని కరుణాకర్. మాజీ ఎంపీటీసీ లు బొడ్డు రాములు, గోవర్ధన్ రెడ్డి, రోమాల ప్రవీణ్ కుమార్, జోగిని తిరుపతి గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ఉన్నారు.

## స్వచ్ఛ కార్మికులకు సిపిఐ ఏఐటీయూసీ అండగా ఉంటుంది




**– పాల్వంచ స్వచ్ఛ కార్మికుల సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాష**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 31 ( మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ వేతనాల చెల్లింపు సమస్యను త్వరలోపరిష్కరిస్తాంకూనంనేని చొరవతో వేతనాల చెల్లింపు సమస్యపరిస్కారం అవుతుంది పాల్వంచ మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న స్వచ్ఛ కార్మికులకు సిపిఐ, ఏఐటీయూసీ అండగా ఉంటుందని, వేతనాలకు సంబందించిన సమస్యను త్వరలో పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. స్థానిక సిపిఐ జిల్లాకార్యాలయంశేషగిరిభవన్ లో బుధవారం జరిగిన పాల్వంచ మున్సిపల్ స్వచ్ఛ కార్మికుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కొత్తగూడెం, ఇల్లందు మున్సిపాలిటీల్లో ఆయా మున్సిపల్ శాఖల నుంచి వేతనాలు చెల్లింస్తుండగా పాల్వంచ మున్సిపాలిటీలో అందుకు భిన్నంగా కుటుంబ యజమానులనుంచి డబ్బులు వసూలు చేసుకోవాలనే నిబంధన వల్ల కార్మికులు నష్టపోతున్నారన్నారు. కుటుంబ యజమానులనుంచి కార్మికులు చీదరింపులకు గురి అవుతున్నారన్నారు. మున్సిపల్ శాఖా ద్వారా వేతనాలు చెల్లించేందుకు స్థానిక ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని, ఇప్పటికే జిల్లా కలెక్టర్, మున్సిపల్ శాఖా మంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారని, త్వరలో సమస్యకు పరిస్కారం లభిస్తుందన్నారు. కార్మికులకు అన్యాయం జరగనివ్వబోమని వారికి అండగా నిలబడి న్యాయం జరిగే వరకు పోరాడతామన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, నాయకులు పాటి మోహన్, బాలాజీ, నాగరాజు, పాషా, హుస్సేన్, కార్తీక్, లాలూ, సంధ్య, రాము, రాణి తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి వేడుకలు



**-నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ జానకి ఐపిఎస్..**

**మహబూబ్ నగర్. అక్టోబర్ 31. (మన వార్త ప్రతినిధి)**
జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్, పుల మాల వేసి సిబ్బంది తో ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ మాట్లాడుతూ, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నాయకత్వంలో భారతదేశంలోని అన్ని రాష్ట్రాలను ఏకీకృతం చేయడం ఒక అపూర్వమైన చరిత్రగా పేర్కొన్నారు. ఆయన దేశంలో సామరస్యాన్ని, ఐక్యతను పెంపొందించేందుకు చేసిన కృషి అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని చెప్పి, దేశ ఐక్యత, భద్రత కోసం ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ జాతీయ ఐక్యత కోసం ప్రేరణ పొందాలని, సామాజిక ఐక్యత మరియు సమానత్వానికి పునాదులు వేయాలని, దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే అంతా కలిసి పనిచేయాలనే సందేశాన్ని ఇచ్చారు. అనంతరం ఎస్పీ జిల్లా పోలీస్ సిబ్బందికి మరియు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు, సిబ్బంది, ఇతర అధికారులు అందరూ ఐక్యత ప్రతిజ్ఞలో పాల్గొని దేశ సమగ్రతను, సామరస్యాన్ని కాపాడేందుకు తమ పాత్రను ప్రాముఖ్యంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీ రాములు, వర్టికల్ డిఎస్పి సుదర్శన్, కృష్ణయ్య నగేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 31 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
భారత దేశ మాజీ ఉప ప్రధాని, మాజీ కేంద్ర హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం ప్రతిజ్ఞ చేసి నివాళ్ళు అర్పించిన జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులు, సిబ్బంది. అనంతరం ఎస్పీ మాట్లాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత స్వాతంత్ర్య పోరాటం, భారతదేశ నిర్మాణంలో అందించిన సేవలను కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ పోరాటమే ఊపిరిగా సాగిన ప్రస్థానం దేశ సమగ్రత కోసం శ్రమించిన ధీరత్వం,అప్పుడే స్వతంత్రం వచ్చిన పసిగుడ్డు లాంటి దేశాన్ని ఒంటిచేత్తో ఏకం చేసి దేశ విభజనతో జాతి గుండెకు గాయమైన వందలాది సంస్థలను ఒక్కటి చేసిన మహనీయుడికి ఘననివాళి,యావత్ భారతావనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబంలో జీవిస్తూ జాతి సమైక్యతకు పునరంకితమై మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర సమరయోధులకు నిజమైన నివాళి అవుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టౌన్ ,రూరల్ సి.ఐ లు కృష్ణ, మొగిలి, ఆర్.ఐ యాదగిరి, ఆర్.ఎస్.ఐ శ్రవణ్ యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ సి సంతోష్ ఆధ్వర్యంలో ఘనంగా దీపావళి వేడుకలు



**గజ్వేల్ అక్టోబర్ 31(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
హైదరాబాద్ లోని డేటా డక్ ఐటీ సొల్యూషన్స్ కంపెనీ లో గురువారం యువ నాయకుడు ఎన్ సీ సంతోష్ ఆధ్వర్యంలో ఘనంగా దీపావళి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ఫౌండర్ మరియు డైరెక్టర్ ఎన్ సీ సంతోష్ గుప్తా ఉద్యోగులతో కలిసి దీపావళి సంబరాలలో పాల్గొని వారికి దీపావళి పండగ శుభాకాంక్షలు తెలిపారు. చాలా రోజుల తర్వాత ఐ టీ కంపనీ లో దీపావళి వేడుకలు నిర్వహించిన ఎన్ సి సంతోష్ కు తోటి మిత్రులు ధన్యవాదాలు తెలిపారు అనంతరం ఎన్ సి సంతోష్ మాట్లాడుతూ అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపి యువత స్వయం శక్తితో ముందుకు వెళ్లాలని ఐటి రంగంలో మంచి భవిష్యత్తు ఉందని గతంలో మా మిత్రుల సహకారంతో ఐటీ కంపెనీ నిర్వహిస్తూ, రాజకీయాల్లో రాణించాలని ఉద్దేశంతో ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి రావడం జరిగిందని అన్నారు

## నేపాలి టిబెటన్ స్వెటర్ మార్కెట్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే



**హనుమకొండ అక్టోబర్ 31(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** నేపాలి టిబెటన్ స్వెటర్ మార్కెట్ ఎగ్జిబిషన్ ను పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ లోని అశోక థియేటర్ ఎదురుగా పాత మున్సిపాలిటీ గ్రౌండ్ లో నేపాలి టిబెటిన్ స్వెటర్ మార్కెట్ ఎగ్జిబిషన్ ను హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి యేటా శీతకాలం ప్రారంభ దశ నుండి మార్చి వరకు హన్మకొండ నగర ప్రజలకు నేపాల్ టిబెటన్ వారు నాణ్యమైన అన్ని రకాల చిన్న వారి నుండి పెద్దలకు ఉపయోగ పడే ఉలెన్ తో తయారు చేసిన వివిద రకాల దుస్తులను అతి తక్కవ ధరలకు అందించడం పట్ల ఎమ్మెల్యే వారిని అభినందించారు. టిబెటన్ రిఫ్యూజ్ హన్మకొండ వారికి ఎల్లవేళలా ఏ సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని పేదలైన నేపాలి టిబెటన్ శరణార్థులకు ప్రతి ఒక్కరు ఆదుకోవాలని అన్నారు. టిబెటన్ వులెన్ స్వెటర్ మార్కెట్ అసోసియేషన్ హన్మకొండ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆహ్వానం మేరకు హాజరైనట్లు ఆయన తెలిపారు. టిబెటిన్ యజమానుల అసోసియేషన్ అధ్యక్షులు,కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో యన్.ఆర్.ఐ పింగిలి భగవాన్‌రెడ్డి,డివిజన్ అధ్యక్షులు మనోహర్‌రావు,
తదితరులు పాల్గొన్నారు..

## 17వ పోలీస్ బెటాలియన్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 31 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
భారత మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి(జాతీయ ఐక్యత దినోత్సవం) సందర్భంగా 17వ బెటాలియన్ సర్ధాపూర్ నందు బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ సి. హెచ్ సాంబశివ రావు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించారు. అనంతరం బెటాలియన్ పోలీస్ అధికారులు మరియు సిబ్బంది అందరి చేత అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ సి. హెచ్ సాంబశివ రావు ప్రతిజ్ఞ చేయించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చర్యలు మరియు సూచనల ద్వారా భారతదేశం యొక్క ఏకీకరణకు పాటుపడతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. నా దేశం యొక్క అంతర్గత ,శాంతి భద్రతలకు నాయొక్క సహాయ సహకారాలు అందిస్తానని , నా దేశం యొక్క ఐక్యతకు పాటుపడుతూ దేశ భద్రతకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని నా ప్రతిజ్ఞ"అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడుగా, భారత తొలి ఉప ప్రధానిగా, హోమ్ మినిస్టర్ గా భారతదేశానికి విశిష్ట సేవలు అందించారని పేర్కొన్నారు దేశం క్లిష్ట సమయంలో ఉన్నప్పుడు రాచరిక సంస్థానాల విలీనంలో వల్లభాయ్ పటేల్ ఎంతో చాకచక్యంగా వ్యవహరించి హైదరాబాద్, జూనాగడ్ వంటి సంస్థానాలను భారతదేశంలో విలీనం చేశారు అని పేర్కొన్నారు. దేశ ఐక్యతకు పాటుపడిన మహనీయుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పండగరోజున కూడా ఆగని అన్నదానసేవలు



**-అన్నం పరబ్రహ్మ స్వరూపం...**
**-మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్...**
**వేములవాడ అక్టోబర్ 31 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1286 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా కూతురి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అక్కేపల్లి విజయ్ సింధూర దంపతులు, దీపావళి సందర్భంగా వెంకటరావు పల్లి వాస్తవ్యులు నక్క శ్రీకాంత్ సంతోష దంపతులు, జువ్వాడి స్నేహలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, రామడుగు శిరీష సాయిచంద్ర దంపతులు, రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదాన కార్యక్రమంలో శాశ్వత సభ్యత్వం పొందాలి అనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని, ట్రస్టు ఫోన్ నం. 92469 39388 నంబరు ద్వారా సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు. నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాగుల చంద్రశేఖర్, సగ్గు రాహుల్, పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**శాయంపేట మన వార్త (అక్టోబరు 31)**పత్తిపాక గ్రామ రెడ్డి సంఘం సభ్యుడు ఊకంటి రాజిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు సంఘం తరపున 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు జెల%శీ%దర్ రెడ్డి, వెంకటరాజురెడ్డి, నరేష్ రెడ్డి, హంసరెడ్డి,రుపిరెడ్డి రాజిరెడ్డి, విజయ్ రెడ్డి, సమ్మిరెడ్డి, పోరెడ్డి రాజిరెడ్డి పాల్గొన్నారు.

## ఇన్స్పెక్టర్ సస్పెండ్..



**-వరంగల్ కమీషనర్ పరిధిలో "ఫోక్సో"కేస్ నమోద్ ఐన ఇన్స్పెక్టర్ సస్పెండ్...**
**హనుమకొండ అక్టోబర్ 31(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):**హనుమకొండ జిల్లా వడ్డెపెల్లి కి చెందిన ఓ బాలిక పై అత్యాచారాయత్నం కేసులో నిందితుడిగా ఉన్న ఇన్స్పెక్టర్ రవికు కుమార్ ని సస్పెండ్ చేస్తూ మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు గతంలో వరంగల్ జిల్లా మామునూరులో పనిచేసిన రవికుమార్ వివాదాల నేపథ్యంలో మూడు వారాల క్రితం మల్టీజోన్- 1 ఐజీ కార్యాలయానికి సరెండర్ చేశారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలోని కాజీపేట టౌన్ లో ఈ నెల 22న రవికుమార్ పై పోక్సో కేసు నమోదైంది. దీన్ని తీవ్రంగా పరిగణించిన పోలీసు ఉన్నతాధికారులు ఆయనపై వేటు వేశారు. పరారీలో ఉన్న రవి కుమార్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## శంకరపట్నంలో ఇందిరాగాంధీ వర్ధంతి



**శంకరపట్నం,అక్టోబర్ 31 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ సభ్యులు మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. హరిత విప్లవం పేదరిక నిర్మూలనకు కృషిచేసిన భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధాని భారతరత్న శ్రీమతి ఇందిరాగాంధీ అని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దుర్గపు తిరుపతి గౌడ్, మండల బీసీ సెల్ ప్రెసిడెంట్ నాంపెల్లి తిరుపతి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొజ్జ చంద్రమౌళి, జిల్లా నాయకులు బండారి తిరుపతి, కల్లేపెల్లి రాజయ్య,కేశవపట్నం గ్రామ శాఖ అధ్యక్షులు సదానందం, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ అమీర్, యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇస్సామొద్దీన్,మహమ్మద్ షారుక్,భూమా ప్రవీణ్, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఆరిఫ్, కార్యకర్తలు చీకట్ల కుమారస్వామి,జనగాం రాజయ్య,గాజుల మహేష్,మోరే పోచయ్య, పూదరి రాజు, కలేసి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 40వ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**శాయంపేట మన వార్త (అక్టోబరు 31)**పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి, ప్రపంచ దేశాల అగ్రనాయకుల మన్ననలు పొందిన ఉక్కుమహిళ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం ఇందిరాగాంధీ 40వ వర్ధంతి సందర్భంగా శాయంపేట కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ అని, బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు బ్యాంకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి ఆశయాలను కొనసాగించి బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మన దేశ కీర్తిని ప్రపంచ నలుమూలలా చాటిచెప్పిన గొప్ప మహిళ ఇందిరాగాంధీ అని కొనియాడారు. వారి రాజకీయ, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని శక్తివంతమైన నాయకురాలిగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఇందిరాగాంధీ దేశానికి అందించిన నిరూపమాన సేవలు నాటితరం నాయకులకే కాదు.., నేటి తరం నాయకులకు సైతం స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దుదిపాల బుచ్చిరెడ్డి , ఎ ఏం సి వైస్ ఛైర్మెన్ మారెపల్లి రవీందర్,నాయకులు చల్లా చక్రపాణి, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, చింద%శీ% రవి, దుబాసి కృష్ణ మూర్తి,మారపల్లి కట్టయ్య, గజ్జి ఐలయ్య, వైద్యుల వెంకట్ రాజిరెడ్డి, రవిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన గండ్ర దంపతుల



**శాయంపేట మన వార్త (అక్టోబరు 31)** శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన ఊకంటి రాజీ రెడ్డి, బిల్లా శ్రీనివాస్ మరియు లోకలబోయిన మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్, భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి నాయకులు చిట్టిరెడ్డి జేపాల్ రెడ్డి,చల్ల సమ్మిరెడ్డి, రూపిరెడ్డి రాజిరెడ్డి, పెద్దిరెడ్డి ఆదిరెడ్డి,బండ నారాయణ రెడ్డి, వైద్యుల తిరుపతి రెడ్డి,పసుల ప్రవీణ్, పల్లెబోయిన రామరాజు, మందాడి రాజు, తుదుం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధానిఇందిరా గాంధీ వర్ధంతి



**అక్టోబర్ 31 మన వార్తా ప్రతినిధి.**
కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్. ఇందిరాగాంధీ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. కల్వకుర్తి పట్టణంలోని ఇంద్రానగర్ కమాన్ దగ్గర ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం దగ్గర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో40వ వర్ధంతి వేడుకలు జరిగాయి. ముందుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథులుగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఆయన ఈ సందర్భంగామాట్లాడుతూ ప్రపంచ దేశాల అగ్ర నాయకుల మండనలు పొందిన ఉక్కు మహిళ మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ మన దేశ కీర్తిని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన గొప్ప మహిళ అని కొనియాడారు. ఇందిరాగాంధీ 1942 మార్చి 26న ఫిరోజ్‌గాంధీని వివాహమాడారు. ఆమెకు ఇద్దరు కుమారులు. 1955లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ, పార్టీ ఎన్నికల కమిటీలలో సభ్యురాలిగా నియమితులయ్యారు. 1958లో కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యురాలిగానియమితులయ్యారుఏఐసిసి జాతీయ సమగ్రతా మండలి ఛైర్ పర్సన్‌గాను, 1956లో అఖిల భారత యువజన కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గాను పనిచేశారు. 1959లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని చేపట్టి 1960 వరకు ఆ పదవిలో కొనసాగారు. 1978లో మళ్ళీ అదే పదవిని చేపట్టారు. 1964 ఆగస్టులో రాజ్యసభకు ఎన్నికైన శ్రీమతి ఇందిరాగాంధీ 1967 ఫిబ్రవరి వరకు పనిచేశారు. నాలుగు, ఐదు, ఆరు లోక్‌సభలోఆమెసభ్యురాలిగా ఉన్నారు. ఏడవ 1980లో లోక్ సభకు ఆమె రాయ్ బరేలీ ఉత్తరప్రదేశ్, మెదక్ ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్నికయ్యారు. తరువాత మెదక్ స్థానాన్ని ఉంచుకుని రాయ్ బరేలీ స్థానాన్ని వదులుకున్నారు. 1967-77లోను తిరిగి 1980లోను కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేతగా ఎన్నికయ్యారు. ఆచరించడంలో తనదైన ప్రత్యేకతను ఇందిరాగాంధీ చాటుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేపల్లి జగన్. శ్రీకాంత్ రెడ్డి. మిరియాల శ్రీనివాస్ రెడ్డి. గోరటి శీను. పద్మా చిన్న. జిల్లెల్ల రాములు. గోవింద్ ఆంజనేయులు. దామోదర్. చంద్రకాంత్ రెడ్డి. అనిల్ గౌడ్. బిసాబాలరాజు. పోల ప్రవీణ్ కుమార్. షాకెర్. నాని యాదవ్. కరణ్. రామకృష్ణ. పాండు. సోఫీ. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ కేవీయస్ రెడ్డి ని సన్మానించిన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**అక్టోబర్ 31 మన వార్త ప్రతినిధి**
రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులుగా ఎన్నికైన కెవిఎన్ రెడ్డి ని కల్వకుర్తి కాంగ్రెస్ నేతలు కొండారెడ్డిపల్లి గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల శ్రీనివాస్ రెడ్డి నాయకులు జగన్ జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు, దామోదర్ గౌడ్ రామకృష్ణ చంద్రకాంత్ రెడ్డి జంగయ్య రామకృష్ణ శ్రీకాంత్ పడకంటి వెంకటేష్ దున్న సురేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు



**-నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు..**
**-మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు...**
**ఇల్లందకుంట,అక్టోబర్ 31 : మన వార్త ప్రతినిధి**
భారతదేశ మాజీ తొలి మహిళా ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ యొక్క 40 వ వర్ధంతి వేడుకలు హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ యొక్క ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు... ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.. అనంతరం రామారావు మాట్లాడుతూ పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉక్కు మహిళ వీర వనిత గరీబ్ హటావో నినాదంతో పేదరికాన్ని తొలగించి దేశాన్ని రక్షించండి అనే నినాదంతో పిలుపునిచ్చి అన్ని రంగాల అభ్యున్నతికి కృషి చేశారు అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు సారంగపాని , గొడిశాల పరమేష్, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి ,దేవేందర్ రెడ్డి, పైడిపల్లి దేవేందర్, వెంకన్న , నెరేళ్ల కుమార్, మోహన్ రెడ్డి , కురిమిండ్ల చిరంజీవి, తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, రాజబాబు, రాజు యూత్ కాంగ్రెస్ నాయకులు గంగారపు మహేష్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## వరికోత యంత్రంలో చెయ్యి ఇరుక్కొని వ్యక్తికి గాయాలు



**శంకరపట్నం,అక్టోబర్ 31(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన పోనేటి ప్రశాంత్(30) కొన్ని సంవత్సరాలుగా వరికోత యంత్రం డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. గురువారం చింతలపల్లిలో మిషన్ తో వరికొస్తుండగా ప్రమాదవశాత్తు చేయి మిషన్ లో పడి తెగిపోయింది. వెంటనే గ్రామస్తులు 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది ఈఎంటీ రొంటాల సురేష్, పైలెట్ అశోక్ రెడ్డి గాయాలైన వ్యక్తికి ప్రథమ చికిత్స అందిస్తూ కుటుంబ సభ్యుల కోరిక మేరకు హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

# ఉక్కు మనిషికి రాష్ట్రపతి నివాళులు..



**అక్టోబర్ 31 (మన వార్త ప్రతినిధి)**
ఢిల్లీ: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని జాతీయ ఐక్యతాదినోత్సవంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, వైస్ ప్రెసిడెంట్ జగదీప్ ధంఖర్ మరియు ఇతర ప్రముఖులు గురువారం పటేల్ కు నివాళులర్పించారు. ఢిల్లీలోని పటేల్ చౌక్‌లోని భారత తొలి ఉప ప్రధాని, హోంమంత్రి పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. 1875లో గుజరాత్‌లోని నాడియాడ్‌లో జన్మించిన పటేల్ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారు. అతని అసాధారణమైన నాయకత్వానికి, జాతీయ సమైక్యతకు లొంగని నిబద్ధతకు ప్రసిద్ధి చెందిన పటేల్ భారతదేశపు ఉక్కు మనిషి గా పిలుస్తారు. జాతీయ ఐక్యతా దినోత్సవం విభిన్న రాచరిక రాష్ట్రాలను ఒకే దేశంగా ఏకం చేయడానికి, భారతదేశ ప్రజలలో సంఘీభావ స్ఫూర్తిని పెంపొందించడానికి ఆయన చేసిన ప్రయత్నాలను గుర్తు చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనా, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రులు నిత్యానంద్ రాయ్, బండి సంజయ్ కుమార్, బీజేపీ ఎంపీ బన్సూరి స్వరాజ్ పాల్గొని పటేల్ చౌక్‌లో సర్దార్ పటేల్‌కు నివాళులర్పించారు.

## వివిధ గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే



శాయంపేట మన వార్త (అక్టోబరు 31)శాయంపేట మండలంలో జోగంపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం మరియు చలివాగు ప్రాజెక్టు తూము వద్ద ఉచిత చేప పిల్లలను వదులుతారని అదేవిదంగా కొప్పుల,వసంతాపూర్,సూర్యనాయక్ తండా,కాట్రపల్లి,ప్రగతిసింగారం,పత్తిపాక,మైలారం,గట్లకానిపర్తి గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమాలలో నాయకులు కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి మరియు అధికార ప్రతినిధి చింద రవి తెలిపారు.

## సివిల్ కాంట్రాక్టర్ బొక్క కుమార్ జన్మదిన వేడుకను నిర్వహించిన



**హనన్ వర్తి అక్టోబర్ 31(వంనవార్త ప్రతినిధి, కొడెపాక(శ్రీకాంత్)**: 66వ డివిజన్ కేంద్రంలో జిడబ్లెంసి సివిల్ కాంట్రాక్టర్ బొక్క కుమార్ జన్మదిన పురస్కరించుకొని వారిని శాలువాతో సత్కరించి మరియు కేక్ కటింగ్ నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేసిన బి ఆర్ స్ పార్టీ 66వ డివిజన్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్ మరియు వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోడ యుగంధర్, మరియు పుల్ల దుర్గా రామ్,బి ఆర్ స్ పార్టీ యూత్ అధ్యక్షులు వల్లాల శ్రీకాంత్ గౌడ్, నాగమల్ల సుధీర్, దుబ్బాల భాస్కర్, కనపర్తి రమేష్, చకిలం చంద్రశేఖర్, పుల్ల రమేష్, మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే


**అక్టోబర్31, నడికూడ(మన వార్త ప్రతి నిధి శనిగరపు రమేష్)**
గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం దామర మండల కేంద్రంలోని సింగరాజుపల్లి గ్రామ ఆర్ అండ్ బి రోడ్ నుండి హరిశ్చంద్రనాయక్ తండా వయా సింగరాజుపల్లి వరకు ఎస్టి ఎస్డిఎఫ్ నిధుల నుండి 3 కోట్ల 4లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంబంధిత అధికారులు, నాయకులు,కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి వేడుకల్లో జిల్లా కలెక్టర్



**–కార్యాలయ సిబ్బంది, వృద్ధులతో టపాకాయలు కాల్చిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**వృద్ధులకు సీట్ల పంపిణీ...**
**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 31, ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
తన క్యాంప్ కార్యాలయ సిబ్బంది, మండెపల్లిలోని వృద్ధాశ్రమంలో గురువారం దీపావళి వేడుకల్లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా తన క్యాంప్ కార్యాలయ సిబ్బందితో టపాకాయలు కాల్చి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు కలెక్టర్ తంగళ్లపల్లి మండలం మండెపల్లిలోని ప్రభుత్వ వృద్ధాశ్రమానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న వృద్ధులతో దీపావళి వేడుకలు చేసుకున్నారు. వారికి స్వీట్లు పంచి పెట్టారు. కలెక్టర్ తమ ఆశ్రమానికి వచ్చి వేడుకల్లో పాల్గొనడంతో వృద్ధులు ఆనందం వ్యక్తం చేశారు. ఇక్కడ జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ గారి పెద్ద కుమారుడు




**–అక్షర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు హబీబ్ అహ్మద్**
కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండే వైద్య వృత్తిలో ప్రావీణ్యం కలిగిన వైద్యుడు, మృదుస్వభావి, స్నేహశీలి,తమ తండ్రి ఉప్పల వెంకటేష్ అన్న గారి ద్వారా సేవా భావం అలవర్చుకొని, తమ కుటుంబం మొత్తమే పేద ప్రజలకు సేవ చేయడం కోసమే అని బహిరంగంగానే ప్రజలకు తెలుపుతూ,అనునిత్యం పేద ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా ఆరోగ్యం పట్ల కల్వకుర్తి మరియు పరిసర నియోజకవర్గాలతో పాటుగా రంగారెడ్డి జిల్లా,నాగర్ కర్నూల్ జిల్లాలలోని నియోజకవర్గ ప్రజల వైద్యం పట్ల చొరవను చూపుతూ తమదైన శైలిలో సొంత గుర్తింపును సంపాదించుకున్న పేద ప్రజల డాక్టర్. వందకు పైగా ఆరోగ్య శిబిరాలను నిర్వహించి. తండాల ప్రజలకు, పల్లెటూరు పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందించిన గొప్ప ఘనత డాక్టర్ ఉప్పల అఖిల్. కల్వకుర్తి నియోజకవర్గ ప్రాంత విద్యార్థుల విద్య కోసం,వైద్యం కోసం, ఆరోగ్యం కోసం ఎల్లవేళలా ప్రజలకు సేవలు అందిస్తున్న లిడాక్టర్ ఉప్పల అఖిల్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీరు ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మీకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలను, సుఖ సంతోషాలను ప్రసాదించాలని దేవుడిని కోరుకోవడం జరుగుతుంది.

## దమ్మపేట సిపిఐ కార్యాలయంలో ఘనంగా ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 31 ( మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. దమ్మపేట మండలం. ఏఐటీయూసీ. 105వ. ఆవిర్భావ దినోత్సవ వేడుకలు. దమ్మపేటలోనిసిపిఐకార్యాలయం నందు. ఘనంగా నిర్వహించారుసిపిఐ మండల కార్యదర్శి సింకిపాక ధర్మ. ఏఐటీయూసీ మండల కార్యదర్శి బెజవాడ రాము మాట్లాడుతూ నిరంతరం కార్మిక కర్షక శ్రామికుల కోసం పోరాడే యూనియన్ ఏఐటియుసి మాత్రమేనని అసంఘటిత రంగ కార్మికుల కోసం. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం. వారి హక్కుల కోసం పోరాడే జెండా ఎర్రజెండా అని. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న. కార్మిక వ్యతిరేక విధానాలను 46లేబర్. కోడ్ లను నాలుగు లేబర్. కోడ్. లుగా మార్చి. కార్మికుల జీవితాలను. విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వానికి. పోరాటాల ద్వారానే బుద్ధి చెప్పాలని. అలాగే. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇస్తానన్న హామీలను వెంటనే అమలు చేయాలని. లేనిపక్షంలో. (ఏఐటీయూసీ.) ఆధ్వర్యంలో. పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి. తమ హక్కులను సాధించుకుంటామని. పోరాడితే పోయేదేముంది. వెధవ బానిస సంకెళ్లు తప్ప. కార్మిక వర్గానికి. అండగా. ఏఐటీయూసీ. మరియు సిపిఐ పార్టీ. ఉంటాయని. వారు అన్నారుఈ కార్యక్రమంలో. మండల సహాయ కార్యదర్శి. బత్తుల సాయి. ఏఐటీయూసీ. జిల్లా కౌన్సిల్ సభ్యులు. రాపోలు శ్రీమన్నారాయణ. (ఏఐవైఎఫ్.) నాయకులు. దొంగ లక్ష్మీనారాయణ. నల్ల ప్రసాద్. మహిళా సమాఖ్య. ఎస్కే జాన్ బి. నక్క నాగమణి. గాజుబోయిన కృష్ణవేణి. ఈశ్వరి. కుమారి. పెంకె ప్రభాకర్. మహేష్. ఆకుల వెంకటేశ్వరరావు. అన్నవరం. ముత్యాలు. ఉదయ్. గోదా నాగేశ్వరరావు. గోడ వెంకటేశ్వరరావు. సంకు రమేష్. పదం భాస్కర్. కోకిలంపాటి వెంకటేశ్వరరావు. గ్రామపంచాయతీ కార్మికులు. ఆటో కార్మికులు. పెయింటర్స్ కార్మికులు. మహిళా కార్మికులు. తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన జిల్లా సహాయ కార్యదర్శి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 31 ( మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సుజాతనగర్ లో ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సుజాతనగర్ మండల కేంద్రంలోని కామ్రేడ్ రజబ్ అలీ భవన్ లో ఏఐటీయూసీ జెండాను ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి జక్కుల రాములు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ గారు కార్యదర్శి కుమారి హనుమంతరావు గారు ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు కేశవరావు మేకల వెంకటేష్ సహాయ కార్యదర్శి వీర్ల దుర్గాప్రసాద్ గడ్డం రాజేందర్ మండల నాయకులు దొడ్డ వెంకన్న సీలపోగు సురేష్ దండు సురేష్ కుమారి కృష్ణ సురేష్ మహేష్ కృష్ణ వెంకటేష్ సతీష్ ప్రవీణ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవం జెండా ఆవిష్కరణ



**శంకరపట్నం,అక్టోబర్ 31 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య జండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలో 1920 లో అమెరికాలోని చికాగో నగరంలో కార్మికుల పోరాటం చేసి తమ హక్కుల కోసం ప్రాణ త్యాగం చేసి మరణించడం జరిగిందని,ఆ మరణం నుండి వారి యొక్క రక్తంతో తడిపి ఎర్రగడ్డ ఎగరవేసిన ఆ రోజు నుండి ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం అన్నారు. ఆరోజు పోరాటం ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న హక్కులను 16 గంటల పని దినాల నుండి 8 గంటల పని దినాలు సాధించుకోవడం జరిగిందన్నారు. అలాగే అనేక హక్కులను సాధించుకోవడం జరిగింది కానీ ఈరోజు ఉన్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు పోరాడి సాధించుకున్న హక్కులను వరించి వేయడం కేంద్ర ప్రభుత్వం కార్మిక సంస్కరణల పేరుతో కార్మిక చట్టాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందన్నారు. దీనికి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునివ్వడం జరిగింది. 105వ జెండా పండుగ ఘనంగా జరుపుకొని స్వీట్లు పంపిణీ చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు మరియు సభ్యులు కన్నం సదానందం, తాడవేణి రవి,ఆటో యూనియన్ అధ్యక్షులు కనకం కుమారు,రామస్వామి కనకం తిరుపతి,సదయ్య ఐలయ్య, రవి,వెంకటస్వామి, రమేష్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం..

**– రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం.**



**జమ్మికుంట, అక్టోబర్ 31( మన వార్త ప్రతినిధి):**
రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం, రైతులు అధైర్య పడవద్దు, రెండు రోజులలో పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అవుతాయని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ ఇంచార్జి ప్రణవ్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. అన్నదాతలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ఎన్నికల సమయంలో వరంగల్ లో ఏర్పాటుచేసిన రైతులకు డిక్లరేషన్ లో ప్రకటించిన నాటినుండి ఇప్పుడు ప్రకటించిన బోనస్ వరకు రైతులకు ఉపయోగపడే పనులు చేశామని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ మీటింగ్ లో సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించడం హర్షదాయకమని,ఇది రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గతంలో ఇబ్బడి,ముబ్బడిగా మిల్లర్లకు అల్లాట్మెంట్ ఇచ్చి ఇప్పటివరకు లెక్కలు లేకుండా పోయాయని మా ప్రభుత్వంలో అలాంటి ఇబ్బందులు కలగకుండా మిల్లర్లకు ప్రణాళికతో అల్లాట్మెంట్ జరుగుతుందని దీన్ని దృష్టిలో ఉంచుకొని కొనుగోల్లు ప్రారంభిస్తున్నామని అన్నారు. సన్నవడ్లు పెట్టమని ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పి రైతులను మోసం చేసిందని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సన్నవడ్లు పండించిన ప్రతి రైతు ఖాతాలో క్వింటాలుకు 500 చొప్పున జమ చేస్తుందని దీన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఇప్పటికే గ్రామాలలో ఐకెపి సెంటర్లు ప్రారంభించామని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,రానున్న రెండు రోజుల్లో సోమవారం వరకు పూర్తి స్థాయిలో కోనుగోలు కేంద్రాలు ప్రారంభం అవుతాయని,పక్కగా రైతులకు బోనస్ ఇస్తామని భరోసా ఇచ్చారు. కొనుగోలు విషయంలో మిల్లర్లు రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని ఆదేశాలు జారీ చేశామని ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని,రైతు పండించిన చివరి గింజవరకు తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. మరోవైపు 500 బోనస్ క్యాబినెట్ ఆమోదంతో ప్రతిపక్షాలకు ఏం చేయాలో అర్థం కాక అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. అలాగే కల్లాల వద్ద రైతులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని,టార్ఫలిన్ కవర్లు బార్ధన్ సకాలంలో రైతులకు అందించాలని కోరారు.